# హర్షిత్ ఇనిస్టిట్యూట్

చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in

ఉచిత Online Exams కొరకు www.99vidya.com

## WORLD GEOGRAPHY

### సూర్యపుటము - ఉష్ణోగ్రత

1) శీతభూములలో కన్నా ఎడారులలో రాత్రులు చల్లగా ఉంటాయి. ఎందుకని?
1) భూమికన్న ఇసుక వేడిని తొందరగా పుట్టిస్తుంది
2) ఆకాశం నిర్మలంగా ఉండటం వలన ఉష్ణవికిరణము రేటు ఎక్కువగా ఉంటుంది
3) భూమికన్నా ఇసుక తొందరగా వేడిని పీలుస్తుంది
4) ఏదీకాదు

2) గాలిలోని అతితక్కువ ఉష్ణోగ్రత రికార్డు అగునది?
1) అర్ధరాత్రి 2) సూర్యోదయం కంటే ముందు
3) సూర్యాస్తమయం అయిన వెంటనే
4) తెల్లవారు జామున 2 గంటలకు

3) భూవాతావరణం అధికంగా చల్లబడునది?
1) సుస్పష్టరాత్రి 2) మేఘావృత దినం
3) మేఘావృత రాత్రి 4) గాలుల దినం

4) రాత్రివేళల్లో భూమి నుండి సముద్రం వైపు వీచే గాలిని ఏమంటారు?
1) సముద్ర మందమారుతము
2) భూ మందమారుతము
3) చల్లని గాలి 4) రాత్రిగాలి

5) దేనిని కొలవడానికి కెల్విన్ కొలమానము వాడుతారు?
1) కాంతిశక్తి 2) ఉష్ణోగ్రత
3) ధ్వని తీవ్రత 4) ఉష్ణశక్తి

6) మేఘావృతమైన రాత్రులు, మేఘాలు లేని రాత్రులలో పోలిస్తే వెచ్చగా ఉంటాయి. ఎందుకు అనగా మేఘాలు?
1) ఆకాశం నుండి చలిగాలులను, భూమిపై అవరోహణా క్రమాన్ని నివారిస్తాయి.
2) భూమి చేత వదిలి వేయబడిన వేడిని వెనుకకు పరావర్తనం చేయడం
3) వేడిని ఉత్పత్తి చేసి భూమి వైపు పంపిస్తాయి
4) వాతావరణం నుండి వేడిని గ్రహించి భూమివైపుకు పంపి స్తాయి.

7) వాతావరణంలో అతి పుష్కలంగా ఉండే వాయువు ఏది?
1) నైట్రోజన్ 2) ఆక్సిజన్
3) కార్బన్ డైయాక్సైడ్ 4) నీటిఆవిరి

8) క్రింది వానిలో గ్రీన్ హౌస్ వాయువు కానిది ఏది?
1) కార్బన్ డయాక్సైడ్ 2) మీథేన్
3) క్లోరో-ఫ్లోరో కార్బన్ 4) సల్ఫ్యూరస్ ఆక్సైడ్

9) భూమి మీద గ్రీన్‌హౌస్ ప్రభావానికి కారణమయ్యే వాయువు ఏది?
1) కార్బన్‌డయాక్సైడ్ 2) నైట్రోజన్
3) ఆక్సిజన్ 4) ధూళికణాలు

10) 'రసాయనిక మార్పులు' చోటు చేసుకునే వాతావరణ పొర ఏది?
1) స్ట్రాటో ఆవరణం 2) మెసో ఆవరణం
3) అయనో ఆవరణం 4) ట్రోపో ఆవరణం

11) ఓజోన్ రంధ్రం ఏ వాతావరణ పొరలో నెలకొని ఉంది?
1) మెసో ఆవరణం 2) ట్రోపో ఆవరణం
3) స్ట్రాటో ఆవరణం 4) అయనో ఆవరణం

12) క్రింది వాటిలో శీతోష్ణస్థితికి సంబంధించిన అతిముఖ్యమైన అంశం ఏది?
1) వర్షపాతం 2) ఉష్ణోగ్రత
3) పీడనం 4) ఆర్ధ్రత

13) భూమి సూర్యుని నుండి గ్రహించే ఉష్ణశక్తిని ఏమని పిలుస్తారు?
1) సూర్యపుటం 2) ఉష్ణోగ్రత
3) సౌరశక్తి 4) భూమి గ్రహణ శక్తి

14) 'సౌరస్థిరాంకం' (Solar Constant) అనగా?
1) సూర్యుని నుండి వెలువడే ఉష్ణశక్తి
2) వాతావరణం గ్రహించే సౌరశక్తి
3) ఒక చదరపు సెం.మీ. భూమి ఒక నిమిషానికి సూర్యుని నుండి గ్రహించే ఉష్ణశక్తి
4) పైవేవి కావు

15) భూమి యొక్క సౌరస్థిరాంకం విలువ ఎంత?
1) 1.76 గ్రా॥ కెలోరీలు 2) 1.94 గ్రా॥ కెలోరీలు
3) 1.82 గ్రా॥ కెలోరీలు 4) 2.00 గ్రా॥ కెలోరీలు

16) సూర్యకిరణాలు భూమిని ఏ రూపంలో చేరుకుంటాయి?
1) దీర్ఘతరంగాలు 2) హ్రస్వ తరంగాలు
3) 1 మరియు 2 4) పైవేవి కావు

17) భూమి నుంచి పరావర్తనం చెందే సౌర వికిరణం ఏ రూపంలో ఉంటుంది?
1) దీర్ఘతరంగాలు 2) హ్రస్వ తరంగాలు
3) 1 మరియు 2 4) పైవన్నీ

18) వాతావరణం ప్రధానంగా ఏ ప్రక్రియ వల్ల వేడెక్కుతుంది?
1) ఉష్ణసంవహనం 2) ఉష్ణబదిలీ
3) ఉష్ణ నిర్వహణం 4) ఉష్ణ వికిరణం

19) భూ ఉపరితలం నుండి పైకిపోతున్న కొద్ది ఉష్ణోగ్రత?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) స్థిరంగా ఉంటుంది 4) పైవేవికావు

20) భూఉపరితలం నుండి పైకి పోయే కొలదీ ప్రతి కిలోమీటరుకు ఉష్ణోగ్రత ఎంత చొప్పున తగ్గుతుంది?
1) 6°.4సెం.గ్రే 2) 5°.3సెం.గ్రే
3) 8.2° సెం.గ్రే 4) 7.5° సెం.గ్రే

21) భూ ఉపరితలం నుంచి పైకి పోయే కొలది ఉష్ణోగ్రత తగ్గుతూ పోయే రేటును ఏమంటారు?
1) ఉష్ణసంతులనం 2) ఉష్ణనిర్వహణం
3) సాధారణ క్షీణతా క్రమం
4) ఉష్ణసంవహనం

22) పగటిపూట, వాతావరణ గరిష్టంగా వేడెక్కే సమయం ఏది?
1) మధ్యాహ్నం 2) ఉదయం
3) మిట్టమధ్యాహ్నం తరువాత
4) సాయంకాలం

23) ధ్రువాలతో పోలిస్తే భూమధ్యరేఖ వద్ద ఉష్ణోగ్రత అధికంగా ఉండడానికి కారణమేమిటి?
1) ధ్రువాలు ఎప్పుడూ మంచుతో కప్పబడి ఉంటాయి.
2) ధ్రువాలు భూమధ్యరేఖ కన్నా అధిక ఎత్తులో ఉండడం
3) ధ్రువాల వద్ద ఏటవాలుగా పడే సూర్యకిరణాలు భూమధ్యరేఖ వద్ద లంబంగా పడడం వలన
4) పైవేవి కావు

24) చెన్నై, తిరువనంతపురంతో పోలిస్తే ఢిల్లీ భూమధ్యరేఖకు దూరంగా ఉన్నప్పటికీ అత్యధిక ఉష్ణోగ్రతలను నమోదు చేయడానికి కారణం ఏమిటి ?
1) చెన్నై, తిరువనంతపురంలు ఢిల్లీ కన్నా అధిక ఎత్తులో ఉండడం
2) మిగిలిన రెండు నగరాల కన్నా ఢిల్లీలో కాలుష్యం ఎక్కువగా ఉండడం
3) చెన్నై, తిరవనంతపురం సముద్రతీర నగరాలుగా కాగా ఢిల్లీ ఖండాంతర్గత ప్రాంతం కావడం
4) పైవన్నీ

25) భూమిపైకి వచ్చే సౌర వికిరణంలో తిరిగి రోదసిలోకి పరావర్తనం చెందించబడే వికిరణాన్ని ఏమంటారు?
1) ఉష్ణసంతులనం 2) ఉష్ణోగ్రత విలోమం
3) ఆల్బిడో 4) 19 యూనిట్లు

26) భూమి యొక్క ఆల్బిడో విలువ ఎంత?
1) 35 యూనిట్లు 2) 51 యూనిట్లు
3) 47 యూనిట్లు 4) 19 యూనిట్లు

27) వేసవికాలంలో సమోష్ణ రేఖలు (Isotherm) సాధారణంగా?
1) ఖండాల మీద భూమధ్యరేఖ దిశగా వంగి ఉంటాయి
2) సముద్రాల మీద భూమధ్యరేఖ వైపుకు వంగి ఉంటాయి
3) సముద్రాల మీద ధ్రువాల వైపుకు వంగి ఉంటాయి
4) అక్షాంశాలకు సమాంతరంగా ఉంటాయి

28) ఒకే ఉష్ణోగ్రత కలిగిన ప్రాంతాలను కలుపుతూ గీసే ఊహరేఖను ఏమని పిలుస్తారు?
1) ఐసోహైట్స్ 2) ఐసోబార్
3) ఐసోథర్మ్ 4) ఐసోనిఫ్

29) వాతావరణ పటంపై సమోష్ణ రేఖలు (Isotherm) దగ్గర, దగ్గరగా ఉండడం దేనిని సూచిస్తుంది?
1) ఉష్ణోగ్రత స్థిరంగా ఉంచడం
2) ఉష్ణోగ్రతలో క్రమమైన మార్పు
3) ఉష్ణోగ్రతలో తీవ్రమైన మార్పు
4) పైవేవి కావు

30) భూగోళం యొక్క సగటు ఉష్ణోగ్రత ఎంత?
1) 10° సెంటీగ్రేడ్ 2) 15° సెంటీగ్రేడ్
3) 31° సెంటీగ్రేడ్ 4) 48° సెంటీగ్రేడ్

31) ఇప్పటి వరకు భూమిపై అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతం ఏది? ఆ ఉష్ణోగ్రత ఎంత
1) గ్రీన్‌లాండ్, 51° సెం.గ్రే
2) లుగ్, 51° సెం.గ్రే
3) అల్ అజీజియా (లిబియా), 58° సెం.గ్రే
4) వోస్టాక్ (రష్యా), 88° సెం.గ్రే

32) వార్షిక సౌరపుటం అధికంగా ఉండే ప్రాంతమేది?
1) 20° అక్షాంశ ప్రాంతం 2) 20° రేఖాంశ ప్రాంతం
3) 30° అక్షాంశ ప్రాంతం 4) 40° రేఖాంశ ప్రాంతం

33) భూమిపై అత్యధిక వార్షిక ఉష్ణోగ్రతా వ్యత్యాసం నమోదయిన ప్రదేశం ఏది?
1) వోస్టాక్ 2) వెర్ఖోయాన్స్క్
3) అల్ అజీజియా 4) సహారా ఎడారి

34) సౌరపుటాన్ని అధికంగానే గ్రహిస్తున్నప్పటికీ భూమధ్యరేఖా ప్రాంతాలు ఉప ఆయనరేఖా ప్రాంతాల కన్నా చల్లగా ఉండడానికి కారణమేమిటి?
1) శీతల సముద్ర ప్రవాహాలు
2) అధిక ఎత్తులో ఉండడం
3) ఆకాశం ఎప్పుడూ మేఘావృతమై ఉండడం
4) పైవన్నీ

35) ఉత్తరార్ధగోళంలో అత్యంత వేడిగా ఉండే నెల ఏది?
1) జూన్ 2) జూలై 3) మే 4) ఏప్రిల్

36) ఒక రోజులో కనిష్ట ఉష్ణోగ్రత ఏ సమయంలో నమోదవుతుంది?
1) అర్ధరాత్రి 2) ఉదయం 2 గంటలకు
3) సూర్యోదయం ముందు4) సూర్యాస్తమయం తర్వాత

37) భూమిపై ఉష్ణసంతులనం ఎలా నిర్వహించబడుతోంది?
1) భూమిపైకి వచ్చే సౌరశక్తి పరావర్తనం చెందడం వల్ల
2) సౌరశక్తిని భూమి గ్రహించడం వల్ల
3) సౌరశక్తిని ధూళికణాలు శోషించుకోవడం వల్ల
4) భూమిపైకి హ్రస్వతరంగాల రూపంలో వచ్చే సౌరవికిరణం మరియు భూమి నుండి దీర్ఘతరంగాల రూపంలో వెలువడే భూవికిరణాల వల్ల

38) ఉష్ణోగ్రతా విలోమం (Temperature Inversion) ఏ ప్రాంతంలో అధికంగా సంభవిస్తుంది?
1) వాయు నిమజ్జనం కారణంగా ఉష్ణోగ్రత పెరగడం
2) ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
3) ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రతలో ఏర్పడే పెరుగుదల
4) వాయు వ్యాకోచం వల్ల ఉష్ణోగ్రత తగ్గడం

39) ఉష్ణోగ్రతా విలోమమునకు అనుకూలమైన పరిస్థితులు ఏవి?
1) మేఘరహితమైన సుదీర్ఘమైన శీతాకాలపు రాత్రులు
2) మేఘావృతమైన వేసవి కాలపు రాత్రులలో నెమ్మదిగా వికిరణం
3) ఉష్ణ ఉపరితలం ప్రాంతం మీద చల్లటి గాలి చలనం
4) వీటిలో ఏదీకాదు

**40) ఉష్ణోగ్రతా విలోమం (Temperature Inversion) ఏ ప్రాంతాలలో అధికంగా సంభవిస్తుంది.?**
1) మైదాన ప్రాంతాలు 2) పీఠభూమిప్రాంతాలు
3) ఖండాంతర పర్వతలోయలు
4) తీర ప్రాంతాలు

**41) ఖండాంతర పర్వత లోయల్లో నివసించే వారు నివాస గృహాలను లోయ దిగువన కాక లోయ వాలులలో కట్టుకోవడానికి కారణం?**
1) లోయ దిగువ భాగాల్లో వర్షపాతం తీవ్రంగా ఉండడం
2) కొండరాళ్ళు జారిపడతాయన్న భయం చేత
3) ఉష్ణోగ్రత విలోమం Inversion కారణంగా లోయ వాలుల వెంబడి ఉష్ణోగ్రతలు మరీ ఎక్కువ కాకుండా మరీ తక్కువ కాకుండా మధ్యస్థంగా ఉండడం
4) పైవన్నీ

**42) సముద్రాల కంటే భూద్రవ్యరాశులు త్వరగా వేడెక్కడానికి గల ప్రధాన కారణం ఏమిటి?**
1) నీటి విశిష్టోష్ణం కంటే భూమి విశిష్టోష్ణం చాలా తక్కువగా ఉండడం
2) నీటి విశిష్టోష్ణం, భూమి కంటే చాలా తక్కువగా ఉండడం
3) జలాశయాల బాష్పీభవనం గాలిని చల్లబరచడం
4) భూమి మీద వృక్షాలు సూర్యకాంతిని నేరుగా భూమి మీద పడకుండా నిరోధించడం

**43) అతి ఉష్ణమండలం ఏ ఏ రేఖల మధ్య ఉంది?**
1) భూమధ్యరేఖ - మకరరేఖ
2) భూమధ్యరేఖ - కర్కాటకరేఖ
3) మకరరేఖ-కర్కాటకరేఖ
4) వీటిలో ఏదీకాదు

**44) భూ ఉపరితలం నుండి పైకి పోతున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడానికి కారణమేమిటి?**
1) ఎగువ వాతావరణంలోకి వీచే శీతల గాలులు
2) భూమి నుంచి పైకి పోయే కొద్దీ వాతావరణ పీడనం తగ్గడం
3) భూమి చుట్టూ ఉన్న వాతావరణం పై నుండి కాక క్రింది నుండి (భూ ఉపరితలం) వేడెక్కడం
4) 2 మరియు 3

**45) సూర్యాస్తమయం తరువాత కూడా వాతావరణం కొంత వేడెక్కడానికి కారణం ఏమిటి?**
1) భూమికి చెందిన రేడియోధార్మికత
2) భౌమవికిరణం 3) అగోచరమైన సౌరవికిరణం
4) సంపీడన ఉష్ణం

**46) ధ్రువ ప్రాంతాలలో సాధారణంగా ఉష్ణోగ్రత తక్కువగా ఉండటానికి కారణం ఏమిటి?**
1) పగళ్ళు చిన్నవిగా ఉండటం
2) సౌరకిరణాలు ఏటవాలుగా పడడం
3) అధిక పీడనం
4) హిమావృతానికి చెందిన అధిక ఆల్బెడో
ఎ) 1, 2 బి) 2,3,4 సి) 2, 4 డి) పైవన్నీ

**47) ఉత్తరార్థ గోళంతో పోలిస్తే దక్షిణార్థ గోళంలో సమోష్ణరేఖలు క్రమంగాను, దూరందూరంగాను ఉండడానికి కారణమేమిటి?**
1) దక్షిణార్థగోళం గ్రహించే సౌరపుటం అధికంగా ఉండడం
2) దక్షిణార్థగోళంలో జలభాగం హెచ్చుగా ఉండడం
3) దక్షిణార్థ గోళంలో సముద్ర ప్రవాహాలు అధికంగా ఉండడం
4) పైవన్నీ

**48) ప్రపంచ ఉష్ణోగ్రత వ్యాప్తికి (విస్తరించిన) సంబంధించిన మౌలిక నియంత్రణ ఏమిటి?**
1) ఎత్తు 2) సూర్యపుటం విస్తరణ
3) భౌమ లక్షణం 4) భూమి సముద్రం విస్తరణ

**49) క్రింది వానిలో భూమిపై ఉష్ణోగ్రతా విస్తరణ ప్రభావితం చేయనిదేది?**
1) అక్షాంశం 2) సముద్ర ప్రవాహాలు
3) భూ, జల విస్తరణ 4) రేఖాంశం

**50) సౌరపుటాన్ని అధికంగానే గ్రహిస్తున్నప్పటికీ భూమధ్యరేఖా ప్రాంతాలు ఉప ఆయనరేఖా ప్రాంతాల కన్నా చల్లగా ఉండడానికి కారణమేమిటి?**
1) శీతల సముద్ర ప్రవాహాలు
2) అధిక ఎత్తులో ఉండడం
3) ఆకాశం ఎప్పుడూ మేఘావృతమై ఉండడం
4) పైవన్నీ

**51) ఉత్తరార్థ గోళంలోని పర్వతాల దక్షిణ వాలులకు సంబంధించి క్రింది వాటిలో సరియైనవి ఏది?**
1) అధిక సౌరశక్తిని గ్రహిస్తాయి
2) తక్కువ సౌరశక్తిని గ్రహిస్తాయి
3) అధిక వర్షపాతాన్ని కలిగి ఉంటాయి
4) దట్టమైన అరణ్యాలతో నిండి ఉంటాయి
ఎ) 1 మాత్రమే బి) 1, 2 సి) 2, 3, 4 డి) పైవన్నీ

**52) మానవ ప్రవర్తనా విధానానికి గల సంబంధాన్ని సూచించడానికి ఉష్ణోగ్రతకు, వర్షపాతానికి సంబంధించిన ఉష్ణోగ్రతను, ఆర్ధ్రతను చూపే రేఖాచిత్రాన్ని ఏమంటారు?**
1) హిప్సోగ్రాఫిక్ రేఖాచిత్రం
2) క్లిమోగ్రాఫ్ 3) ఎర్గోగ్రాఫ్
4) హైథర్‌గ్రాఫ్

**53) క్రింది వాటిని పరిశీలింపుము?**
ప్రతిపాదన (A): భూమి తన కక్ష్యామార్గంలో అపహేళిస్థానంలో ఉన్నప్పుడు అధిక పరిమాణంలో సౌరశక్తి చేరుతుంది.
కారణము (R): భూమి సూర్యునికి అతిదగ్గరగా ఉంటుంది.
1. (A) మరియు (R) నిజమైనవి, (A) కి (R) సరియైన వివరణ.
2. (A) మరియు (R) నిజమైనవి, కాని (A) కి (R) సరియైన వివరణ కాదు.
3. (A) నిజమైనది (R) నిజమైనది కాదు.
4. (A) నిజమైనది కాదు (R) నిజమైనది.

**54) క్రిందివానిలో నిజమైన వాటిని గుర్తించుము?**
1) ఉత్తర ధృవప్రాంతము వేసవి అయనాంతము రోజున గరిష్టంగా సౌరవికిరణాన్ని పొందుతుంది.
2) శీతాకాల అయనాంతము రోజున దక్షిణ ధృవప్రాంతము గరిష్టంగా సౌరవికిరణాన్ని పొందుతుంది.
3) విషవత్తుల రోజులలో భూమధ్యరేఖా ప్రాంతాన్ని గరిష్టంగా సౌరవికిరణము చేరుతుంది.
4) పైవన్నీయు

**55) భూ వాతావరణము క్రింద తెలిపిన ఏ సమయము నుంచి వేడెక్కుతుంది?**
1) ఉదయం 6 గంటల నుంచి
2) మిట్టమధ్యాహ్నం నుంచి
3) 2 గంటల తర్వాత నుంచి
4) సాయంత్రం 6 గంటల తరువాత

**56) క్రింది వాటిని పరిశీలింపుము?**
ప్రతిపాదన (A): భూభాగాలు, జలభాగాలు ఉష్ణోగ్రతకు విభినంగా స్పందిస్తాయి.
కారణము (R): భూభాగాల విశిష్టోష్ణము కంటే, జలభాగాల విశిష్టోష్ణము అధికము.
1. (A) మరియు (R) నిజమైనవి, (A) కి (R) సరియైన వివరణ.
2. (A) మరియు (R) నిజమైనవి, కాని (A) కి (R) సరియైన వివరణ కాదు.
3. (A) నిజమైనది (R) నిజమైనది కాదు.
4. (A) నిజమైనది కాదు (R) నిజమైనది.

## సూర్యపుటము – ఉష్ణోగ్రత - KEY

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 1 | 4) 2 | 5) 2 | 6) 2 | 7) 1 | 8) 4 | 9) 1 | 10) 4 | 11) 3 | 12) 2 | 13) 1 |
| 14) 3 | 15) 2 | 16) 2 | 17) 1 | 18) 1 | 19) 2 | 20) 1 | 21) 3 | 22) 3 | 23) 3 | 24) 3 | 25) 3 | 26) 1 |
| 27) 2 | 28) 3 | 29) 3 | 30) 2 | 31) 3 | 32) 1 | 33) 2 | 34) 3 | 35) 2 | 36) 3 | 37) 4 | 38) 3 | 39) 1 |
| 40) 3 | 41) 3 | 42) 1 | 43) 3 | 44) 3 | 45) 2 | 46) 3 | 47) 2 | 48) 2 | 49) 4 | 50) 3 | 51) 1 | 52) 4 |
| 53) 4 | 54) 4 | 55) 3 | 56) 1 | | | | | | | | | |